ప్రచురణార్థమైన

# భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం
# నేర విచారణ అప్పీలు అధికార పరిధి
# క్రిమినల్ అప్పీలు నెంబర్ 1439/2009

బాబీ ...అప్పీలుదారు(లు)

వర్సెస్

స్టేట్ ఆఫ్ కేరళ ...ప్రతివాది (లు)

## తీర్పు

**బి.ఆర్.గవాయ్, న్యాయమూర్తి.**

1. ఎర్నాకుళంలోని కేరళ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం (ఇందులో ఇకపై "హైకోర్టు" గా పేర్కొనబడుతుంది) , 18.12.2004 న అదనపు సెషన్స్ జడ్జి , ఫాస్ట్ ట్రాక్ కోర్టు – II (అడ్ హక్ కోర్టు) (నియతకాళిక కోర్టు) (ఇందులో ఇకపై 'ట్రయల్ కోర్టు' గా పేర్కొనబడుతుంది) , త్రిస్సూర్ సెషన్స్ కేసు నంబర్ 208/2003 లో షిబు అలియాస్ షిబుసింగ్ (1 వ నిందితుడు) మరియు బాబీ (3వ నిందితుడు/ప్రస్తుత అప్పీలుదారు) లను దోషులుగా నిర్ధారించి శిక్ష విధిస్తూ వెలువరించిన తీర్పును సమర్థిస్తూ సదరు నిందితులు దాఖలు చేసిన క్రిమినల్ అప్పీలు నెంబర్లు 326 , 230 మరియు 847/2005 కొట్టివేస్తూ 25.08.2008 తేదీన వెలువరించిన తీర్పు మరియు ఉత్తర్వును సవాలు చేస్తూ ప్రస్తుత అప్పీలు దాఖలైంది. అయితే , అదే ఆరోపిత తీర్పులో , బిజు అలియాస్ బాబి (2వ నిందితుడు) దాఖలు చేసిన అప్పీలును అనుమతిస్తూ అతనిపైన మోపిన అభియోగాలన్నిటి నుంచి అతనిని నిర్దోషిగా నిర్ధారిస్తూ విడుదల చేయబడ్డాడు.

2. ప్రస్తుత అప్పీలుకు దారి తీసిన వాస్తవాలు సంక్షిప్త వివరణ సహితంగా ఈ కింది విధంగా ఉన్నాయి:

2.1 తేదీ 21.11.2000 న విశ్వనాథన్ (మృతుడు) భార్య లీలా (ఫిర్యాది/పిడబ్ల్యు1) త్రిస్సూర్ జిల్లాలోని అంతిక్కాడు పోలీసు ఠాణాలో వాంగ్మూలం ఇస్తూ తన భర్త అయినటువంటి విశ్వనాథన్ (మృతుడు) చిన్న తమ్ముడు షిబు అలియాస్ షిబుసింగ్ (1వ నిందితుడు) దోషి అని , అనేక దొంగతనాలలో అతనికి

ప్రమేయం ఉన్నందున అతను జైలు శిక్ష అనుభవిస్తున్నాడని , సదరు దొంగలించబడిన వస్తువులను తన భర్త అమ్మివేశాడని వివరించింది.

2.2 ఫిర్యాది కథనం ప్రకారం... షిబు అలియాస్ షిబూ సింగ్ (1వ నిందితుడు) జైలు నుంచి తప్పించుకుని పరారయ్యాడని, తను జైలు నుంచి తప్పించుకున్నట్లు విశ్వనాథన్ (మృతుడు) పోలీసులకు చెబుతాడన్న భయంతో షిబు అలియాస్ షిబూ సింగ్ (నిందితుడు) ఇతర నిందితులతో పాటు అనగా 2 వ నిందితుడి నుండి 7 వ నిందితుడి వరకు 20.11.2000 తేదీ సాయంత్రం 8 గంటలకు విశ్వనాథన్ (మృతుడు) ఇంటికి జీపులో వచ్చాడు. నిందితులు విశ్వనాథన్ (మృతుడు) ను పట్టుకుని కత్తి పెట్టి అతని నోటిలోకి బలవంతంగా మద్యం పోసి , అపస్మారక స్థితికి చేరుకునేంత వరకు తాగేలా బలవంతం చేశారు. లీల (ఫిర్యాది /పిడబ్ల్యు1) కలగజేసుకోవడానికి ప్రయత్నించినప్పుడు నిందితులు కత్తితో ఆమెను గాయపరచే క్రమంలో ఆమె అరచేతికి గాయాలయ్యాయి. ఆ తర్వాత భర్తతో పాటుగా లీల కళ్ళకు గం తలు కట్టి జీపులో ఎక్కించారు. సుమారు 30 కిలోమీటర్ల దూరం ప్రయాణించిన తర్వాత ఫిర్యాది /పిడబ్ల్యు1 ను ఆమె స్వస్థలమైన పూమల దగ్గర దించేశారు. ఆ గ్రామంలోని బైజు అనే స్థానికుని సహాయంతో ఆమె తన ఇంటికి చేరుకోగానే తన సోదరుడైన బాబు (పిడబ్ల్యు6) కు పైన పేర్కొనబడిన సంఘటన గురించి వివరించింది. దాంతో అతను ఆ రాత్రి విశ్వనాథన్ (మృతుడు) కోసం వెతికే ప్రయత్నం చేశాడు. మరుసటి రోజు , అనగా 2000 నవంబ రు 21 న బాబు (పిడబ్ల్యు 6) తో పాటు లీల (ఫిర్యాది /పిడబ్ల్యు1) త్రిస్సూర్ జిల్లాలోని అంతికాడు పోలీస్ ఠానాలో వాఙ్మూలం (ఎగ్జిబిట్ ఎ-1) ను దాఖలు చేసింది. పైన పేర్కొనబడిన ఫిర్యాదులోని వివరాల మేరకు (ప్రథమ సమాచార నివేదిక) ఎఫ్ఐఆర్ (సంక్షిప్తంగా 'ఎఫ్ఐఆర్') ఎగ్జిబిట్ పి – 19 ను ఇతర అజ్ఞాత వ్యక్తులతో పాటుగా పైన పేర్కొనబడిన నిందితులపైన (భారత శిక్షాస్మృతి) ఐపికసి , 1860 (ఇందులో ఇక మీదట "ఐపినసి " గా పేర్కొనబడుతుంది) సెక్షన్లు 395 మరియు 365 కింద శిక్షార్హమైన నేరాలకు గాను నమోదు చేయబడింది.

2.3 బాబీ (3వ నిందితుడు/ప్రస్తుత అప్పీలు దారు) ను 25 నవంబర్ 2000 తేదీన పోలీసులు అరెస్టు చేశారు. అతను వెల్లడించిన సమాచారం (ఎగ్జిబిట్ పి 23) ఆధారంగా , భారత పూజ నది ఒడ్డున గల పట్టితర వద్ద ఖననం చేయబడిన విశ్వనాథన్ మృతదేహాన్ని స్వాధీన పరచుకున్నారు. అదనంగా , దొంగిలించబడిన వస్తువులు కూడా 3వ నిందితుని ఇంటి నుంచి స్వాధీనం చేసుకున్నారు మరియు అవి

ఎగ్జిబిట్ పి – 14 గా గుర్తు చేయబడ్డాయి. షిబు అలియాస్ షిబూ సింగ్ (1వ నిందితుడు) మరియు బిజూ అలియాస్ బాబు (2వ నిందితుడు) లను 28 నవంబర్ 2000 తేదీన గురువాయూర్ లోని ఒక లాడ్జి నుండి గురువాయూర్ పోలీసులు అరెస్టు చేశారు. తదనంతరం , వారిని 2 డిసెంబర్ 2000 తేదీన అంతిక్కాడు పోలీసులకు అప్పగించారు. షిబు అలియాస్ షిబూ సింగ్ (1వ నిందితుడు) వెల్లడించిన సమాచారం మేరకు మృతదేహాన్ని ఖననం చేసేందుకు ప్రదేశాన్ని తవ్వడానికి వినియోగించిన పారను ఖననం చేయబడిన మృతుని వెలికి తీసిన ప్రాంతంలో ప్లాస్టిక్ సంచీలో దాచి ఉంచగా స్వాధీనం చేసుకున్నారు.

2.4 దర్యాప్తు ముగింపు దశలో, జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్, కోర్టు – II, త్రిస్సూరు లో అభియోగ పత్రం (చార్జ్ షీట్) దాఖలు చేయబడడంతో ఆయన ఈ కేసును సెషన్స్ కోర్టు , త్రిసూరుకు తదుపరి విచారణ నిమిత్తం పంపించారు.

2.5 భారతీయ శిక్షాస్మృతి (ఐపిలసి) సెక్షన్లు 395, 364 , 365 , 380 మరియు సెక్షన్ 34 తో కలిపి చదివే సెక్షన్ 302 కింద శిక్షార్హమైన నేరాల కోసం ట్రయల్ కోర్టులో అభియోగాలు రూపొందించబడ్డాయి.

2.6 తాము నేరం చేయలేదని పేర్కొంటూ ఘటనపై విచారణ జరిపించాలంటూ నిందితులందరూ కోరారు. నిందితులు నేరం చేసినట్టుగా తెలియపరచడానికి ప్రాసిక్యూషన్ 33 మంది సాక్షులను విచారించింది. ఎమ్ఓ 1 నుండి ఎమ్ఓ 14 వరకు గుర్తుపెట్టబడిన 14 ముఖ్యమైన వస్తువులను ప్రాసిక్యూషన్ పేర్కొంది. ఎదురు పరీక్ష (క్రాస్ ఎగ్జామినేషన్) లో ప్రతివాది వైపు నుండి , మృతుని తండ్రి శేఖరన్ (డిడబ్ల్యు-1) ను ఎదురు ప్రశ్నలు వేశారు. సెక్షన్ 313 (నేర శిక్షా స్మృతి) క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, 1973 (సంక్షిప్తంగా "సిఆర్‌పిసి") కింద నిందితులను ప్రశ్నించినప్పుడు వారు తమ ముందు ఉంచిన సాక్ష్యంలో తమకు వ్యతిరే కంగా కనిపించిన పరిస్థితులను ఖండించారు. విచారణ ముగింపు దశలో, ట్రయల్ కోర్టు షిబు అలియాస్ షిబూ సింగ్ (1వ నిందితుడు) , బిజు అలియాస్ బాబు (2వ నిందితుడు) మరియు బాబీ (3వ నిందితుడు/ప్రస్తుత అప్పీలుదారు) లపై మోపబడిన అభియోగాలపై దోష నిర్ధారణ చేసి తదనుసారం (భారతీయ శిక్షాస్మృతి) ఐపితసి సెక్షన్ 34 తో కలిపి చదివే సెక్షన్ 302 కింద శిక్షార్హమైన నేరానికి వారికి జీవిత ఖైదు విధించింది. (భారతీయ శిక్షాస్మృతి) ఐపిబసి సెక్షన్లు 364 ,

395 మరియు సెక్షన్ 34 తో కలిపి చదివే సెక్షన్ 201 కింద శిక్షార్హమైన నేరాలకు వివిధ కాలాలకు కఠిన కారాగార శిక్ష అనుభవించాలని కూడా ఆదేశించింది. శిక్షలు ఏక కాలంలో అమలు జరపాలని ఆదేశించారు.

2.7 సదరు తీర్పుతో వ్యధితులై , నిందితులు 1 నుండి 3 వరకు హైకోర్టులో వరుస అప్పీళ్ళు దాఖలు చేశారు. ఆక్షేపిత తీర్పు ద్వారా హైకోర్టు , షిబు అలియాస్ షిబూ సింగ్ (1వ నిందితుడు) మరియు బాబీ (3వ నిందితుడు/ప్రస్తుత అప్పీలుదారు) దాఖలు చేసిన అప్పీళ్లను కొట్టివేసింది , అయితే బిజు అలియాస్ బాబు (2వ నిందితుడు) దాఖలు చేసిన అప్పీలును అనుమతించేందుకు అంగీకారం తెలుపుతూ బిజు అలియాస్ బాబు (2వ నిందితుడు) కి సంబంధించినంత వరకు ట్రయల్ కోర్టు దోష నిర్ధారణ మరియు శిక్షను పక్కన పెట్టింది.

3. తద్వారా బాధితుల ప్రస్తుత అప్పీలు.

4. అప్పీలుదారు – బాబీ తరపు సీనియర్ న్యాయవాది శ్రీ ఆర్. బసంత్ మరియు ప్రతివాది – కేరళ రాష్ట్రం తరపు సీనియర్ న్యాయవాది శ్రీ కె.ఎన్.బాలగోపాల్ వాదనలను విన్నాము.

5. (భారత శిక్షాస్మృతి) ఐపిసీ సెక్షన్లు 395,365, 364, 201, 380, 302 మరియు సెక్షన్ 34 తో కలిపి చదివే సెక్షన్ 302 కింద శిక్షార్హమైన నేరాలకు అప్పీలుదారు – బాబీని దోషిగా నిర్ధారించి శిక్షించడంలో ట్రయల్ కోర్టు , హైకోర్టు రెండు కూడా పొరపాటు చేశాయని సీనియర్ న్యాయవాది శ్రీ బసంత్ వాదించారు. అప్పీలుదారు – బాబీ పై కేసును నిరూపించడంలో ప్రాసిక్యూషన్ నిస్సందేహంగా విఫలమైందని, ప్రాసిక్యూషన్ కేసులో లోపాలు ఉన్నట్టుగా స్పష్టంగా తెలుస్తోందని ఆయన నివేదించారు. అంతే కాదు, విచారణ సందర్భంలో విచారించబడిన ప్రాసిక్యూషన్ సాక్షుల వాంగ్మూలాలలో వ్యత్యాసాలు ఉన్నాయని హైకోర్టు కూడా గుర్తించిందని ఆయన వెల్లడించారు. బిజు అలియాస్ బాబు (2వ నిందితుడు) కు సంబంధించి ఫిర్యాది/పిడబ్ల్యు 1 వాంగ్మూలం వైరుధ్యంగా కూడా ఉండడం హైకోర్టు స్పష్టంగా గమనించింది, వీటి ఆధారంగానే హైకోర్టు సదరు నిందితుడు బిజు అలియాస్ బాబు (2వ నిందితుడు) ను అతనిపై మోపిన అన్నీ అభియోగాల నుండి నిర్దోషిగా ప్రకటించింది.

6. నిందితుడు పోలీసుల ముందు చేసిన వాంగ్మూలాల ఆధారంగా నిందితుని సమక్షంలో స్వాధీన పరచుకున్న కేసులలో (భారత సాక్ష్యాల చట్టం) ఎవిడెన్స్ యాక్ట్ , 1872 (ఇందులో ఇకపై 'ఎవిడెన్స్

యాక్ట్' గా పేర్కొనబడుతుంది) ప్రకారం మెమో అవసరం అని శ్రీ బసంత్ వాదించారు. ప్రస్తుత కేసులోని రికార్డులో ఉన్న సాక్ష్యాధారాలను పరిశీలించినప్పుడు (భారత సాక్ష్యాల చట్టం) , ఎవిడెన్స్ యాక్ట్ లోని సెక్షన్ 27 ప్రకారం విశ్వనాథన్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న సమయంలో గాని లేదా ప్రత్యక్ష లేదా పంచ్ (పంచనామా) సాక్షుల సంతకాలు తీసుకోవడం గాని చేయలేదని మరియు (భారత సాక్ష్యాల చట్టం) ఎవిడెన్స్ యాక్ట్ లోని సెక్షన్ 27 ప్రకారం మెమో సిద్ధం చేయలేదని నివేదించారు. ఇంకా వాదనలు వినిపిస్తూ, బాబీ (ప్రస్తుత అప్పీలుదారు) నుండి సేకరించిన సమాచారం ఆధారంగా వ్యవహరించే సందర్భంలో మెమోను సిద్ధం చేయాల్సిన కర్తవ్యం (దర్యాప్తు అధికారి) ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్ (సంక్షిప్తంగా 'ఐఓ') దేనని మరియు ఐఓ నుండి అటువంటి నిశ్చేష్టత , ప్రాసిక్యూషన్ కేసును , కనీసం చనిపోయిన వ్యక్తి మృతదేహాన్ని స్వాధీనపరచుకున్నట్లు రుజువు చేయడానికి సంబంధించినంతవరకు , నీరుగారుస్తుందని నివేదించారు.

7. ట్రయల్ కోర్టు కేవలం 'చివరిగా చూసిన' సిద్ధాంతం ఆధారంగా ఈ కేసులో సంఘటనల కలయికకు సంబంధించి ప్రాసిక్యూషన్ అదే విషయాన్ని నిరూపించినట్టుగా నిర్ధారించిందని శ్రీ బసంత్ పేర్కొన్నారు. విచారణ సమయంలో పరిశీలించిన సాక్షుల వాంగ్మూలాలతో పాటు రికార్డులో ఉన్న ఇతర సాక్ష్యంతో ధృవీకరించాల్సిన అవసరం ఉన్నందున , చివరిగా చూసిన సిద్ధాంతం ఆధారంగా మాత్రమే నిందితుని నేరారోపణ నిర్వ హణీయమైనది కాదని కూడా వాదించారు. దిగువ కోర్టులు ఆధారపడిన ప్రాసిక్యూషన్ సాక్షుల సాక్ష్యాలలోని వ్యత్యాసాలను ఎత్తిచూపుతూ, అప్పీలుదారు దోష నిర్ధారణ ఆ విధమైన ప్రాతిపదికన మాత్రమే నిర్వహణీయమైనది కాదని వెల్లడించారు.

8. దీనికి ప్రతికూలంగా , శ్రీ బాలగోపాల్ వాదనలను వినిపిస్తూ , దిగువ కోర్టులు నిందితుల పైన మోపబడిన అభియోగాలకు గాను వారిని దోషులుగా గుర్తిస్తూ ఏకాభిప్రాయాన్ని వెల్లడించాయని మరియు ప్రాసిక్యూషన్ నేరారోపణ పరిస్థితులను నిస్సందేహంగా నిరూపించిందని వాదించారు. ఇది నిందితుల అపరాధం తప్ప వేరే నిర్ధారణకు దారి తీయని సంఘటనల కలయికను కూడా నిరూపించిందని వెల్లడించారు. ఈ సందర్భంలో ఆయన **సురేశ్ చంద్ర బహ్రీ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్ [1995 సప్లిమెంట్ (1) ఎస్‌సిసి 80]**కేసులో ఈ కోర్టు వెలువరించిన తీర్పును ఉదహరించారు.

9. నిస్సందేహంగా , ప్రస్తుత కేసు పూర్తిగా ప్రాసంగిక సాక్ష్యంపై ఆధారపడింది. శరద్ బర్థిచంద్ సర్దా వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర [(1984) 4 ఎస్‌సిసి 116] కేసులో ఈ కోర్టు త్రిసభ్య ధర్మాసనం పూర్తిగా పరిస్థితుల సాక్షంపై ఆధారపడిన కేసులో నేరారోపణకు సంబంధించి ప్రధాన నియమాలను నిర్దేశించింది. ఈ కేసులో ఈ కోర్టు పరిశీలనను మేము ప్రయోజనకరంగా సూచించదలచుకున్నాము.

> 153. "ఒక నిందితునిపై కేసు పూర్తిగా నిర్ధారించడానికి ముందు ఈ కింది నిబంధనలను నెరవేర్చాలని ఈ తీర్పులోని నిశిత విశ్లేషణ తెలుపుతోంది:
>
> (1) నేర నిర్ధారణకు రావాల్సిన పరిస్థితులు పూర్తిగా నిర్ధారించబ డాలి.
>
> సంబంధిత పరిస్థితులు "తప్పక చేయవలెను లేదా చేయాలి" మరియు "కాబోలు" కాదని ఈ కోర్టు సూచించిందన్న విషయం ఇక్కడ గమనించదగ్గది. శివాజీ సహబ్రావ్ బొబడే వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర [(1973) ఎస్‌సి 793 ; 1973 ఎస్‌సిసి (క్రిమినల్) 1033: 1973 క్రిమినల్ లా జర్నల్ 1783] కేసులో ఈ కోర్టు నిర్ణయించినట్లుగా "నిరూపించబడవచ్చు" మరియు "తప్పక నిరూపించబడాలి లేదా నిరూపించవలెను" మధ్య వ్యాకరణ బద్ధత మాత్రమే కాదు న్యాయాత్మక ప్రత్యేకత కూడా ఉంది. ఈ కింది విధంగా పరిశీలనలు సూచించబడ్డాయి [ఎస్‌సిసి పేరా 19, పేజీ 807: ఎస్‌సిసి (క్రిమినల్) పిటిషన్ నెంబర్ 1047]:
>
> " ఖచ్చితంగా, ప్రాథమిక నియమం ఏమిటంటే కోర్టు దోషిగా నిర్ధారించే ముందు నిందితుడు తప్పక దోషిగా ఉండాలి మరియు 'కావచ్చు' మరియు 'కాబోలు' మధ్య మానసిక దూరం సుదీర్ఘమైనది మరియు ఖచ్చితమైన నిర్ధారణల నుండి అస్పష్ట భావనలను విభజిస్తుంది."
>
> (2) ఆ విధంగా నిర్ధారించబడిన వాస్తవాలు నిందితుని నేరానికి సంబంధించిన వాదనతో మాత్రమే స్థిరంగా ఉండాలి.
>
> (3) పరిస్థితులు నిర్ణాయక స్వభావంతోను మరియు ఉద్దేశంతోను ఉండాలి.
>
> (4) వారు రుజువు చేయవలసినది తప్ప సాధ్యమయ్యే ప్రతి వాదనను మినహాయించాలి , మరియు

(5) నిందితుని నిర్దోషిత్వానికి అనుగుణంగా ఎలాంటి సహేతుకమైన విషయాలను వదిలివేయకుండా ఉండటానికి సాక్ష్యం మొత్తం సంఘటనల కలయికతో కూడుకుని ఉండాలి మరియు మానవ సంభావ్యతలో సదరు చర్య నిందితుడి చేసిన చర్యగా చూపించాలి."

10. అందువల్ల నేరాన్ని నిర్ధారించే పరిస్థితులు పూర్తిగా నిరూపించాల్సిన అవసరం ప్రాసిక్యూషన్ కు ఉందని స్పష్టంగా తెలుస్తోంది. కోర్టు , నిందితుని దోషిగా నిర్ధారించే ముందు నిందితుడు 'కావచ్చు' మరియు కేవలం 'కాబోలు' అనేది ప్రాథమిక నియమం అని కోర్టు నిర్ధారించింది. 'నిరూపించబడవచ్చు' మరియు 'తప్పక నిరూపించబడాలి' లేదా 'నిరూపించవలెను' మధ్య వ్యాకరణ బద్ధత మాత్రమే కాకుండా న్యాయాత్మక ప్రత్యేకత కూడా ఉందని నిర్ధారించింది. ఆ విధంగా నిర్ధారించబడిన వాస్తవాలు నిందితుని నేరానికి సంబంధించి మాత్రమే స్థిరంగా ఉండాలి , అనగా , నిందితుడు దోషి అనే తప్ప మరి యే ఇతర వాదనపై వారు వివరించకూడదు. నిరూపించవలసినది తప్ప, సాధ్యమయ్యే ప్రతి వాదాన్ని మినహాయించే విధంగా పరిస్థితులు ఉండాలని నిర్ధారించబడింది. నిందితుని అమాయకత్వానికి అనుగుణంగా ఎలాంటి సహేతుకమైన ఆధారాలను వదిలి వేయకుండా ఉండటానికి పూర్తి సాక్ష్యానికి సంబంధించిన సంఘటనల కలయిక ఉండాలి , మరియు సమస్త మానవ సంభవనీయతల ద్వారా ఆ చర్య నిందితుడి చేత చేయబడినట్టుగా నిరూపించబడాలి.

11. ఈ మార్గదర్శక సూత్రాలలో తెలిసిన వాస్తవాల దృష్ట్యా, మేము ప్రస్తుత కేసును పరిశీలించాల్సి ఉంది.

12. ట్రయల్ కోర్టు ఈ కింది సందర్భాల పైన ఆధారపడింది:

( i) చివరిసారిగా మృతునితో కలిసి ఉండగా చూడటం;

( ii) 3వ నిందితుడు – బాబీ వద్ద నుంచి నగలతో సహా దొంగలించబడిన వస్తువులను తిరిగి పొందడం ;

( iii) 1వ నిందితుడు షిబు అలియాస్ షిబూ సింగ్ నుండి పలుగు స్వాధీనపరచుకోవడం;

( iv) 3వ నిందితుడు – బాబీ సూచన మేరకు మృతదేహాన్ని స్వాధీనం చేసుకోవడం.

13. పైన పేర్కొనబడిన పరిస్థితులను ప్రాసిక్యూషన్ నిరూపించగలగడంతో ట్రయల్ కోర్టు 1 మరియు 3వ నిందితులను ట్రయల్ కోర్టు దోషులుగా నిర్ధారించింది. అప్పీలులో , బిజు అలియాస్ బాబి (2వ నిందితుడు) పై కేసును నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైనట్టుగా హైకోర్టు భావించడంతో అతనిని విడుదల చేసింది.

14. 2వ నిందితునికి సంబంధించినంత వరకు ప్రాసిక్యూషన్ ఈ కేసును నిస్సందేహంగా నిరూపించడంలో విఫలమైందని హైకోర్టులోని ద్విసభ్య ధర్మాసనం (డివిజన్ బెంచ్) నిర్ణయించినప్పటికీ , 1 వ మరియు 3వ నిందితులకు సంబంధించినంత వరకు ప్రాసిక్యూషన్ ఈ కేసును నిస్సందేహంగా నిరూపించిందని పేర్కొంది.

15. పిడబ్ల్యు–1 సాక్ష్యం ఆధారంగా నిందితులు మృతుని సహచర్యంలో చివరిసారిగా కనిపించిన సందర్భాన్ని ట్రయల్ కోర్టు మరియు హైకోర్టు ప్రధాన నేరారోపణగా గుర్తించింది. బాబీ (ప్రస్తుత 3వ నిందితుడు/అప్పీలుదారు) కి సంబంధించినంత వరకు , మృతదేహం మరియు ఆభరణాల స్వాధీనానికి సంబంధించి అదనపు ఆధారాలు ఉన్నాయని హైకోర్టు గమనించింది. షిబు అలియాస్ షిబూ సింగ్ (1వ నిందితుడు) విషయానికొస్తే , మృతదేహాన్ని ఖననం చేసేందుకు శ్మశాన స్థలంలో తవ్వడానికి వినియోగించిన పలుగును స్వాధీనపరచుకోవడాన్ని షిబు అలియాస్ షిబూ సింగ్ (1వ నిందితుడు) నేరాన్ని రుజువు చేసిన అదనపు సందర్భంగా హైకోర్టు గుర్తించింది.

16. చివరిగా చూసిన సిద్ధాంతానికి సంబంధించినంత వరకు **స్టేట్ ఆఫ్ యుపి వర్సెస్ సతీష్ [(2005) 3 ఎస్‌సిసి 114]**కేసులో ఈ కోర్టు పరిశీలనలను ఈ దిగువన పేర్కొనడం సముచితం:

> “22. నిందితులు మరియు మృతుడు చివరిసారిగా సజీవంగా కనిపించిన సమయానికి మరియు మృత వ్యక్తి చనిపోయినట్లు కనుగొనబడిన సమయానికి అంతరం చాలా తక్కువగా ఎక్కడైతే ఉంటుందో , నిందితుడు కాకుండా మరెవరైనా నేరకర్తృత్వం వహించే అవకాశం అసాధ్యమయ్యే సందర్భంలో ‘చివరిగా — చూసిన సిద్ధాంతం ’ ఆచరణలోకి వస్తుంది. సుదీర్ఘ విరామం ఉన్నప్పుడు మరియు ఇతర వ్యక్తులు మధ్యలో వచ్చే అవకాశం ఉన్నప్పుడు మృతుడు చివరిసారిగా నిందితులతో కనిపించినట్టుగా కొన్ని సందర్భాలలో సానుకూలంగా నిర్ధారించడం కష్టం. నిందితులు మరియు మృత వ్యక్తి చివరిసారిగా

> కలిసి కనిపించినట్టుగా నిర్ధారించడానికి ఇతర వాస్తవానుకూల సాక్ష్యం గనక లేనట్లయితే, ఆ కేసులలో నేర నిర్ధారణ చేయడం ప్రమాదకరం. ఈ కేసులో పిడబ్ల్యు 2 సాక్ష్యంతో పాటు మృత వ్యక్తి మరియు నిందితుడిని పిడబ్ల్యు లు 3 మరియు 5 సాక్షులు కలిసి చూసినట్టుగా సానుకూల సాక్ష్యాలు ఉన్నాయి."

17. నిందితులు మరియు మృత వ్యక్తి చివరిసారిగా సజీవంగా కనిపించిన సమయానికి మరియు మృత వ్యక్తి చనిపోయినట్లు కనుగొనబడిన సమయానికి అంతరం చాలా తక్కువగా ఉన్నప్పుడు నిందితుడు తప్ప మరెవరూ నేర కర్తృత్వం వహించే అవకాశం అసాధ్యం అయ్యే సంధర్భంలో 'చివరిగా చూసిన సిద్ధాంతం' ఆచరణలోకి వస్తుందన్న విషయం సుస్పష్టం. చివరిసారిగా చూసిన సమయం మరియు వ్యక్తి చనిపోయినట్లు కనుగొనబడిన సమయానికి మధ్య అంతరం చాలా సుదీర్ఘమైనదైతే , మధ్యలో మరో వ్యక్తి వచ్చే అవకాశాన్ని తోసిపుచ్చలేము.

18. ప్రస్తుత కేసులో , ఫిర్యాది /పిడబ్ల్యు 1 ప్రకారం , మృతుడిని 2000 నవంబర్ 20 వ తేదీ రాత్రి 8 గంటలకు నిందితులు తీసుకువెళ్లారు. 2000 నవంబర్ 21 వ తేదీన తనను అక్రమంగా నిర్బంధించారని, 2000 నవంబర్ 25 వ తేదీన తనను అరెస్ట్ చేసినట్టుగా చూపించారని అప్పీలుదారుని వాదన ఉన్నప్పటికీ, ఆ అంశంలోకి వెళ్లాల్సిన అవసరం మాకు కనిపించడం లేదు. ఐఓ సాక్ష్యాన్ని గనక పరిశీలించినట్లయితే, 2000 నవంబర్ 25 వ తేదీన బాబి (ప్రస్తుత 3వ నిందితుడు/అప్పీలుదారు) మనలూరు కడవు దగ్గర నిలబడి ఉన్నాడన్న రహస్య సమాచారం ఆధారంగా అతను ఆ ప్రదేశానికి వెళ్లాడని మరియు మధ్యాహ్నం 2 గంటల సమయంలో అతన్ని అరెస్టు చేసినట్లుగా తెలుస్తోంది. అతని నేరాంగీకారం ఆధారంగా అతని ఇంటి నుంచి వివిధ వస్తువులను స్వాధీనం చేసుకున్నట్టుగా ఆయన తన సాక్ష్యంలో పేర్కొన్నారు. ఆ తర్వాత అదే రోజున మృతుడిని ఖననం చేసిన భరతపుజలోని ప్రదేశానికి నిందితుడు దారి చూపడంతో వెళ్లారు. అక్కడికి వెళ్ళిన తర్వాత అక్కడ మట్టి నేల మెత్తగా ఉన్నట్టు గమనించి, అప్పుడు అసాధారణ సమయం కావడం మూలాన అక్కడి స్థలంలో రక్షణ ఏర్పాటు చేసినట్లుగా ఆయన పేర్కొన్నారు. తర్వాత 2000 నవంబర్ 26 వ తేదీన 3వ నిందితునితో పాటు వారు అక్కడికి చేరుకున్నారు మరియు ఒట్టపాలం తహసీల్దారు శవ పంచాయితీ నివేదికను సిద్ధం చేసినట్లుగా ఆయన పేర్కొన్నారు.

19. ముందస్తుగా, జీవించి ఉన్న వ్యక్తిని నిందితులు తీసుకువెళ్లిన తర్వాత , అతని మృత దేహాన్ని స్వాధీనం చేసుకున్న నాటికి కనీసం ఐదు రోజుల వ్యవధి ఉన్న విషయం సుస్పష్టమే. ఏదేమైనా , కీలక విషయం ఏమిటంటే బాబీ (ప్రస్తుత నిందితుడు/అప్పీలుదారు) దారి చూపిన మేరకు మృతదేహాన్ని వెలికి తీయడాన్ని ప్రాసిక్యూషన్ నిస్సందేహంగా నిరూపించిందని నిర్ధారించగలదా. బాబీ (ప్రస్తుత 3వ నిందితుడు/అప్పీలుదారు) దారి చూపిన మేరకు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ప్రాసిక్యూషన్ నిర్ధారించిన సందర్భంలో మాత్రమే ఐదు రోజుల వ్యవధి యొక్క ఔచిత్యం ఉదయిస్తుంది.

20. 1946 వ సంవత్సరంలోనే **పులుకూరి కోటయ్య అండ్ అదర్స్ వర్సెస్ కింగ్ ఎంపరర్ (1946 ఎస్‌సిసి ఆన్లైన్ పీసీ 47)** కేసులో భారత సాక్ష్యాధారాల చట్టం సెక్షన్ 27 లోని నిబంధనలను ప్రివీ కౌన్సిల్ పరిశీలించింది. ఆ కేసులో ప్రివీ కౌన్సిల్ పరిశీలనలను ఇక్కడ సూచించడం సబబుగా ఉంటుంది:

> "భారత సాక్ష్యాధారాల చట్టంలోని సెక్షన్ 27 విధివిధానాలను గురించిన రెండవ ప్రశ్నను ఇప్పుడు పరిశీలిద్దాం. ఆ సెక్షను మరియు దానితో పాటు చదవాల్సిన మునుపటి రెండు విభాగాలు ఈ విధంగా ఉన్నాయి. [గౌరవనీయ న్యాయమూర్తి (హిజ్ లార్డ్ షిప్) భారత సాక్ష్యాధార చట్టంలోని 25 , 26 మరియు 27 సెక్షన్ లను చదివి కొనసాగించారు] సాంకేతిక అర్థం గల పదాలలో చెప్పబడనటువంటి సెక్షన్ 27 మునుపటి సెక్షన్ విధించిన నిషేధానికి మినహాయింపును సూచిస్తుంది మరియు పోలీసు కస్టడీలో ఉన్న వ్యక్తి చేసిన కొన్ని ప్రకటనలను నిరూపించడానికి వీలు కల్పిస్తుంది. ఈ సెక్షన్ ను అమల్లోకి తీసుకురావడానికి అవసరమైన షరతు ఏమిటంటే, ఒక పోలీసు అధికారి కస్టడీలో ఏదైనా నేరానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి నుండి అందుకున్న సమాచారం ఫలితంగా ఒక వాస్తవాన్ని కనుగొనడాన్ని తప్పనిసరిగా బహిష్కరించబడాలి , తద్వారా కనుగొనబడిన వాస్తవానికి స్పష్టంగా సంబంధించిన చాలా సమాచారం నిరూపించబడవచ్చు. ఇవ్వబడిన సమాచారం ఫలితంగా వాస్తవం కనుగొనబడితే, కొంత హామీ ఇవ్వబడుతుంది , తద్వారా సమాచారం నిజమని , తదనుగుణంగా సాక్ష్యం ఇవ్వడానికి సురక్షితంగా అనుమతించబడుతుందనే అభిప్రాయంపై ఈ విభాగం ఆధారపడింది; కానీ స్పష్టమైన రీతిలో అనుమతించదగిన సమాచార పరిధి , అటువంటి సమాచారం కలిగి ఉండాల్సిన వాస్తవం యొక్క ఖచ్చితమైన స్వభావంపై ఆధారపడి

ఉండాలి, మరియు సాధారణంగా పోలీసు కస్టడీలో ఉన్న వ్యక్తి ఏదో ఒక ప్రదేశం నుండి మృత దేహం , ఆయుధం లేదా ఆభరణాలు వంటి ఏదైనా వస్తువును సూచించినప్పుడు , సమాచారం ఇచ్చిన వ్యక్తి ఆరోపణలు ఎదుర్కొంటున్న నేరానికి సంబంధించినది అని చెప్పబడినప్పుడు ఈ సెక్షను అమల్లోకి వస్తుంది. క్రౌన్ తరపు మిస్టర్ మెగా , ఆ సందర్భంలో వాదిస్తూ "కనుగొనబడిన వాస్తవం" అనేది సూచించబడిన భౌతిక వస్తువు మరియు దానికి సంబంధించిన ఏదైనా సమాచారం నిరూపించబడుతుందని నివేదించారు. ఈ దృక్పధం ప్రకారం , ఒక వ్యక్తి ఇచ్చిన సమాచారం ఆధారంగా , సూచించబడిన శవం తాను హత్యచేసిన వ్యక్తిదని , సూచించిన ఆయుధం ఆ వ్యక్తిని హత్య చేయడానికి ఉపయోగించినదని , ఆదా సూచించిన ఆభరణాలు దోపిడిలో దొంగిలించబడినవని, అన్న ఆమోదయోగ్యమైనవే. సెక్షన్ 27 ఈ విధమైన ప్రభావాన్ని కలిగియున్నప్పుడు, పోలీసులకు లేదా పోలీసు అదుపులో వున్న వ్యక్తులు చేసిన నేరాంగీకారాలపై గతంలో రెండు సెక్షన్లు విధించిన నిషేధంలో చాలా తక్కువ వాస్తవం మిగిలి ఉంటుంది. పోలీసుల ప్రభావంలో ఉన్న వ్యక్తి అనవసరమైన ఒత్తిడిని ఉపయోగించడం ద్వారా నేరాన్ని అంగీకరించడానికి ప్రేరేపించబడతాదనే శాసనమండలి భయంవల్ల ఆ నిషేధం ప్రేరణ పొంది ఉండవచ్చు. కానీ నిషేధాన్ని ఎత్తివేయడానికి అవసరమైనదంతా తర్వాత సూచించిన వస్తువుకు సంబంధించిన సమాచారాన్ని ఒప్పుకోవడంలో చేర్చడం అయితే, పోలీసులచే ఒప్పించే అధికారాలు సందర్భ సహితంగా నిరూపించబడతాయని మరియు ఆచరణ విషయానికొస్తే నిషేధం దాని ప్రభావాన్ని కోల్పోతుందను కోవడం సహేతుకమేననిపిస్తుంది. ఇది సాధారణ విధి విధానాల సూత్రాలపై మినహాయింపు సెక్షన్ గా గౌరవనీయ న్యాయమూర్తులు భావిస్తారు. సెక్షన్ 26 ద్వారా జోడించబడిన సెక్షన్ 27 యొక్క సారాంశాన్ని నిరర్థకం చేయదగిననదిగా పరిగణించరాదు. గౌరవనీయ న్యాయమూర్తుల దృష్టిలో , సెక్షన్ లో కనుగొనబడిన 'వాస్తవాన్ని' చూపబడిన వస్తువుకు సమానమైనదిగా పరిగణించడం తప్పు ; కనుగొనబడిన వాస్తవ వస్తువు చూపబడిన ప్రదేశాన్ని మరియు ఇందుకు సంబంధించి నిందితునికి తెలిసే ఉంటుంది మరియు అందించిన సమాచారం తప్పనిసరిగా వాస్తవికతతో స్పష్టంగా ఉండాలి. చూపబడిన వస్తువుకు సంబంధించిన గత

వినియోగదారు లేదా గత చరిత్రకు సంబంధించిన సమాచారం అది కనుగొనబడిన నేపథ్యంలో దాని ప్రకటనకు సంబంధించినది కాదు. అయితే సమాచారం " నేను నా ఇంటిపైకప్పులో దాచిన కత్తిని తీసుకువస్తాను" అని అదుపులో వున్న వక్తి అందించిన కత్తి కనుగొనబడటానికి దారి తీయదు; కత్తులు చాలా ఏళ్ల క్రితం కనుగొనబడ్డాయి. సంచారం ఇచ్చి వ్యక్తి ఇంట్లో అతనికి తెలిసినట్లుగా కత్తి దాచబడిందన్న వాస్తవం కనుగొనడానికి ఇది దారితీస్తుంది, మరియు ఆ కత్తి నేరం చేయడానికి ఉపయోగించబడినట్లుగా రుజువైతే , కనుగొనబడిన వాస్తవం చాలా సంద ర్భోచితంగా ఉంటుంది. కానీ వివరణకు "దానితో నేను 'ఎ' ను పొడిచాను" అన్న పదాలను జోడించినట్లయితే , ఆ పదాలు ఆమోదయోగ్యం కావు, ఎందుకంటే అవి సమాచారమిచ్చే వ్యక్తి ఇంట్లో కత్తిని కనుగొనడంతో సబంధం కలిగివుండవు".

(ప్రాముఖ్యత అందించబడింది)

21. భారత సాక్ష్యాధా ర చట్టంలోని సెక్షన్ 27 ప్రకారం కనుగొనబడిన వాస్తవం వస్తువు చూపబడిన ప్రదేశాన్ని మరియు ఇందుకు సంబంధించి నిందితునికి తెలిసి ఉండాలి. చూపబడిన వస్తువును సంబంధించిన గత వినియోగదారు లేదా గత చరిత్రకు సంబంధించిన సమాచారం దాన్ని కనుగొనడానికి సంబంధించినది కాదు. ఈ అభిప్రాయాన్ని ఈ కోర్టు అనేక కేసులలో స్థిరంగా అనుసరించింది.

22. చంద్రన్ వర్సెస్ ది స్టేట్ ఆఫ్ తమిళనాడు [(1978) 4 యస్ సి సి 90] కేసులో 1వ నిందితుని వాంగ్మూలనికి సంబంధించిన రికార్డు లేనప్పుడు నేరంలో ఇరికించి వస్తువులకు సంబంధించిన సాక్ష్యాధారాలను పరిశీలించి సందర్భం ఒకటి ఈ కోర్టుకు వచ్చింది. పేర్కొన్న కేసులో కూడా ఆభరణాలను స్వాధీన పరచుకోవడానికి దారి తీసే చట్టంలోని సెక్షన్ 27 కింద 1వ నిందితుని వాంగ్మూలం నమోదు కాలేదు. పిడబ్ల్యు – 34 ముందు నమోదు చేసిన నేరాంగీకార వాంగ్మూలం (ఎక్షిబిట్ పి – 27) ప్రకారం అందులోని 1వ నిందితుని సూచన మేరకు నగలు రికవరీ చేయబడినట్లుగా సెషన్స్ జడ్జి అలాగే హై కోర్టు తప్పిదం చేసినట్లుగా ఈ కోర్టు గమనించింది. సదరు కేసులో ఈ కోర్టు పరిశీలనలను ఈ కింద సూచించడం సందర్భోచితంగా ఉంటుంది:

"36........ ఈ ఆభరణాలు స్వాధీనానికి కారణమైన ఎ – 1 యొక్క నేరాంగీకార వివరణ ఏదీ భారత సాక్ష్యాధార చట్టంలోని సెక్షన్ 27 కింద రుజువు కాలేదన్నది వాస్తవం....."

23. భారత సాక్ష్యాధార చట్టంలోని సెక్షన్ 27 కింద నిందితుని నేరాంగీకార వివరణ నిరూపించబడనందున ఆభరణాల స్వాధీనం పైన ఆధారపడటానికి ఈ కోర్టు నిరాకరించిన విషయం సుస్పష్టం.

24. స్టేట్ ఆఫ్ కర్నాటక వర్సెస్ డేవిడ్ ఆన్ జారియో అండ్ అనదర్ [(2002) 7 యస్ సి సి 728] కేసులో ఈ కోర్టు చేసిన పరిశీలనలను ఈ కింద పెర్కోవడం సముచితం:

"5. ........ ఒక పోలీసు అధికారి అదుపులో ఉన్న వ్యక్తి నుండి సమాచారం రాకపోతే లేదా పోలీసు అధికారి అదుపులో లేని వ్యక్తి నుండి సమాచారం వచ్చినప్పుడు , సెక్షన్ 27 ప్రకారం అనుమతించదగిన ఈ సమాచారం ఆమోదయోగ్యం కాదు. ఆమోదయోగ్యమైన ప్రకటన సెక్షన్ 2 ప్రకారం ఏదైతే ఉందో, అదే నిరూపించబడాలి, దానిపై పోలీసు అధికారి రూపొందించిన అభిప్రాయం కాదు. మరో మాటలో చెప్పాలంటే , ఇచ్చిన కచ్చితమైన్ సమాచారం , నిందితుడు పోలీసుల అదుపులోవుండగా కని పెట్టడానికి దారి చూపిన కచ్చితమైన సమాచారం. అందువల్ల ఇవ్వబడిన సమాచారాన్ని నమోదు చేసి నిరూపించడం , అలా నమోదు చేయని పక్షంలో , కచ్చితమైన సమాచారాన్ని , సాక్ష్యం ద్వారా సమర్పించడం,

నిందితుడు మరియు ప్రాసిక్యూషన్ రెండింటి ప్రయోజనాల కోసం అవసరం. "

(ప్రాముఖ్యత అందించబడింది)

25. సుబ్రమణ్య వర్సెస్ స్టేట్ ఆఫ్ కర్నాటక [(2022) యస్ సి సి ఆన్ లైన్ యస్ సి 1400] కేసులో ఇటీవల ఈ కోర్టులోని త్రిసభ్య ధర్మాసనం ఈ విధంగా నిర్ధారించింది:

"82. పైన పేర్కొన్న వాంగ్మూలాలను దృష్టిలో ఉంచుకుని , ప్రాసిక్యూషన్ చట్టానికి అనుగుణంగా ఆవిష్కరణలను నిరూపించగలిగి, స్థాపించగలిగిందా అని పరిశీలించడానికి మేము ముందుకు సాగుతాము. భారత సాక్ష్యాధార చట్టంలోని సెక్షన్ 27 ఈ విధంగా ఉంది: "

27. "నిందితుల నుండి ఎంత సమాచారం అందిందో నిరూపించవచ్చు.–

> అయితే, ఏదైనా నేరానికి పాల్పడినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి నుండి అందిన సమాచారం ఆధారంగా ఏదైనా వాస్తవం పోలీసు అధికారి అదుపులో ఉన్నప్పుడూ , అది ఒప్పుకోలు అయినా , కాకపోయినా , త ద్వారా కనుగొనబడిన వాస్తవానికి స్పష్టంగా సంబంధించిన సమాచారం నిరూపించబడవచ్చు."

83. పైన పేర్కొనబడిన సాక్షులందరి వాంగ్మూలాలలోని మొదటి మరియు ప్రాథమిక బలహీనత ఏమిటంటే, వారిలో ఎవరూ ఇక్కడ అప్పీలుదారు చేసినట్లుగా చెప్పబడిన కచ్చితమైన వివరణను బహిర్గతం చేయలేదు, ఇది చివరికి భారత సాక్ష్యాధారాల చట్టంలోని సెక్షన్ 27 కింద సంబంధిత వాస్తవాన్ని కనుగొనడానికి దారి తీసింది.

84. ఒక వేళ , దర్యాప్తు అధికారి గురించి , నిందితుడు / అప్పీలుదారు తన స్వేచ్ఛానుసరం మరియు స్వబుద్ధితో పోలీసుల అధీనంలో ఉండగా , నేరం చేయడానికి అతను వినియోగించిన ఆయుధాన్ని దాచిపెట్టిన ప్రదేశానికి , మృతదేహాన్ని ఖననం చేసిన ప్రదేశానికి , దుస్తులు మొదలైన వాటికి దారి చూపిస్తానని ఒక ప్రకటన చేసినట్లుగా చెబితే అప్పుడు దర్యాప్తు అధికారి చేయవలసిన మొదటి పని పోలీసు స్టేషన్ లోనే ఇద్దరు స్వతంత్ర సాక్షులను పిలవడమే. ఒకసారి ఇద్దరు స్వతంత్ర సాక్షులు పోలీసు స్టేషన్ కు చేరిన తర్వాత నేరానికి సంబంధించిన ఆయుధాన్ని దాచినట్లుగా చెప్పబడిన ప్రదేశాన్ని సూచించడానికి సబంధించి తగు విధంగా ప్రకటన చేయాల్సిందని నిందితుడిని కోరాలి. పోలీసుల అదుపులో ఉన్నప్పుడూ నిందితుడు ఇద్దరు స్వతంత్ర సాక్షుల (పంచనామా సాక్షులు) ముందు అటువంటి ప్రకటన చేసినప్పుడు , దర్యాప్తు అధికారి చట్టానికి అనుగుణంగా రూపొందించగల పంచనామాలోని మొదటి భాగంలో నిందితుడు వెలిబుచ్చిన ఖచ్చితమైన వివరణ లేదా ఖచ్చితమైన పదాలను పొందుపరచాలి. భారత సాక్ష్యాధారాల చట్టంలోని సెక్షన్ 27 ప్రయోజనం కోసం పంచనామాలోని ఈ మొదటి భాగం ఎల్లప్పుడు స్వతంత్ర సాక్షుల (పంచనామా సాక్షుల) సమక్షంలో పోలీస్ స్టేషన్లో రూపొందించబడుతుంది. తద్వారా నిందితుడు తన ఇష్టాన్ని వ్యక్తపరుస్తూ మరియు నేరానికి ఉపయోగించిన ఆయుధం లేదా ఏదైనా ఇతర వస్తువును దాచిపెట్టిన స్థలన్ని సూచించడానికి తన ఇష్టానుసారం ఒక నిర్దిష్ట

ప్రకటన చేశాడన్న విశ్వసనీయతను తెలియ జేస్తుంది. పంచనామా మొదటి భాగం పూర్తి కాగానే , పోలీసు బృందం నిందితుడు మరియు ఇద్దరు స్వతంత్ర సాక్షులతో (పంచనామా సాక్షులు) నిందితుడు దారిచూపే నిర్దిష్ట ప్రదేశానికి వెళ్తుంది. అక్కడి నుంచి నేరానికి వినియోగించిన ఆయుధం లేదా రక్తం మరకలువున్న బట్టలు లేదా మరేదైనా వస్తువు కనుగొనబడినట్లయితే , మొత్తం ప్రక్రియలో అభాగం పంచనామాలో రెండవ భాగాన్ని ఏర్పరుస్తుంది. భారత సాక్ష్యాధారాల చట్టంలోని సెక్షన్ 27 ప్రకారం పరిశీలనాధికారి పరిశోధనాపూర్వత (డిస్కవరీ) పంచనమను ఈ విధంగా రూపొందించాలని చట్టం భావిస్తోంది. దర్యాప్తు అధికారి యొక్క మొత్తం మౌఖిక సాక్ష్యాన్ని గనక మనం చదివినట్లయితే పైన పేర్కొనబడిన అన్నీ సంబంధిత అంశాల్లో అదీ లోపం ఉందని స్పష్టమవుతుంది.”

26. భారత సాక్ష్యాధార చట్టంలోని సెక్షన్ 27 ప్రకారం ఐఓ పరిశోధనాపూర్వత (డిస్కవరీ) పంచనామాను ఏవిధంగా రూపొందించాలని చట్టం ఆదేశిస్తుందో ఈ కోర్టు విపులంగా పరిశీలించింది. ప్రస్తుత సందర్భంలో, పైన పేర్కొనబడిన అవసరానికి అనుగుణంగా పరిశోధనాపూర్వత (డిస్కవరీ) పంచనామా ఉండటాన్ని పక్కన పెడితే , భారత సాక్ష్యాధార చట్టంలోని సెక్షన్ 27 కింద బాబీ (3వ నిందితుడు / అప్పీలుదారు) వాంగ్మూలం నమోదు చేయబడలేదు. అందువల్ల బాబీ (ప్రస్తుత నిందితుడు / అప్పీలుదారు) సూచన మేరకు మృతుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పరిస్థితిని నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైందని మేము మా పరిశీలనాభిప్రాయంలో భావిస్తున్నాము.

27. హై కోర్టు ఆధారం చేసుకున్న మరో సందర్భం ఏమిటంటే, ఆభరణాలను స్వాధీన పరచుకోవడం బాబీ (ప్రస్తుత 3వ నిందితుడు / అప్పీలుదారు) సూచన మేరకు జరిగింది. ఆ విధమైన స్వాధీనత పై ఆధారపడటంలో ట్రయల్ కోర్టు మరియు హై కోర్టు రెండు స్పష్టమైన తప్పిదానికి పాల్పడినట్టుగా మేము గుర్తించాము. ఆరోపిత స్వాధీనతా పత్రం సృష్టించబడినదానికి తగిన ఆధారాలు ఉన్నాయని మరియు ఎక్జిబిట్ పి 14 ప్రకారం సూచించబడిన స్వాధీనత ఒక ప్ర హసన క్రియ. అయినప్పటికీ , ట్రయల్ కోర్టు ఇప్పటికీ నిందితులను దొషులుగా నిర్ధారించడానికి సదరు స్వాధీనత పైనే ఆధారపడింది. మా దృష్టిలో ట్రయల్ కోర్టు నిర్ధారణ ఈ విషయంలో పూర్తిగా విరుద్ధమైనది మరియు దీనిని హై కోర్టు ధృవీకరించింది.

28. శిబు అలియాస్ హిబుసింగ్ (1వ నిందితుడు) కు సంబంధించినంత వరకు ట్రయల్ కోర్టు మరియు హై కోర్టు ఆధారపడాలని కోరిన అదనపు సందర్భం ఏమిటంటే పారను స్వాధీనపరచుకోవడం బాబీ (ప్రస్తుత 3వ నిందితుడు / అప్పీలుదారు) సూచన మేరకు మృతుని మృతదేహాన్ని స్వాధీన చేసుకున్నట్లు సూచించబడిన అదీ ప్రదేశం నుండి ఈ పారను కూడా స్వాధీన పరచుకునట్లుగా గమనించాలి. బాబీ (ప్రస్తుత 3వ నిందితుడు / అప్పీలుదారు) బహిర్గత ప్రకటన ద్వారా పార స్వాధీన పరచుకున్న ప్రదేశం ఇప్పటికే తెలుసునని ట్రయల్ కోర్టు మరోసారి గుర్తించింది. అయినప్పటికీ , ఆ పారను స్వాధీన పరచుకోవడం సాక్ష్యంలో అంగీకరించదగినదిగా ఇప్పటికే పేర్కొంది. హిబు అలియాస్ హిబు సింగ్ (1వ నిందితుడు) మాత్రమే తెలియకుండా, ఇప్పటికే తెలిసిన ప్రదేశం నుండి ఈ పారను స్వాధీనపరచుకోవడం జరిగిందని స్పష్టంగా తెలుస్తుంది. అటువంటి నిర్ధారణకు రావడంలో ట్రయల్ కోర్టు మళ్లీ వివక్షతకు పాల్పడినట్టుగా మేము గ్రహించము.

29. పిడబ్ల్యు 1 వాంగ్మూలం ఆధారంగా ఇప్పుడు మిగిలివున్న ఏకైక సందర్భం కేసులో చివరిసారిగా కనిపించిన నిందితుని సందర్భమేనన్న విషయంసుస్పష్టం. ఈ సందర్భంలో , కేవలం చివరిగా చూసిన సిద్ధాంతం ఆధారంగా , నేరారోపణ నమోదు చేయబడనట్టుగా మేము గుర్తించాము. బాబీ (ప్రస్తుత 3వ నిందితుడు / అప్పీలు దారు) సూచన మేరకు మృతుని మృతదేహాన్ని స్వాధీన పరచుకున్నట్టు నిరూపించడంలో ప్రాసిక్యూషన్ పూర్తిగా విఫలమైంది. ట్రయల్ కోర్టు ప్రకారం కూడా బాబీ (ప్రస్తుత 3వ నిందితుడు / అప్పీలుదారు) ఇంటి నుండి వస్తువులను స్వాధీన పరచుకోవడం ఒక ప్రహసనమే కాదు , కల్పితం కూడ. షిబు అలియాస్ షిబు సింగ్ (1వ నిందితుడు) సూచన మేరకు పారను స్వాధీనం చేసుకోవడమనేది ట్రయల్ కోర్టు ప్రకారం కూడా బాబీ (ప్రస్తుత 3వ నిందితుడు / అప్పీలుదారు) చేసిన ప్రకటన కారణంగానే తెలిసిన ప్రదేశం నుండి జరిగిందన్న విషయం గమనార్హం.

30. ఈ పరిస్థిలలో నిందితుని అపరాధం తప్ప మారేతర నిర్ధారణకు దారితీసే నేరారోపణ పరిస్థితుల గొలుసు కట్టు సంఘ టనల కలయికను నిరూపించడంలో ప్రాసిక్యూషన్ పూర్తిగా విఫలమైనట్టుగా మేము గమనించాము.

31. సీనియర్ న్యాయవాది శ్రీ బాల గోపాల్ ప్రస్తావించిన సురేష్ చంద్ర బహ్రి (పైన పేర్కొనబడినది) తగు విషయానికి వస్తే అదీ ఈ కోర్టు 40వ పేరాలో పేర్కొన్న విధంగా అసందర్భమైనది. ఈ కోర్టు ఈ విధంగా గమనించింది:

> "40...... పైన పేర్కొనబడిన సమర్పణల చట్ట పూర్వాపరాలు లేదా లోపాలను చర్చించి ముందు , సందర్భోచిత సాక్ష్యాల ఆధారంగా నేరారో పణకు సంబంధించిన చట్టం బాగా స్థిరపడిందని మరియు ఈ విషయమై వివరణాత్మక చర్చ అవసరం లేదని మేము పేర్కొనాలను కుంటున్నాము. అందుబాటులో ఉన్న సాక్ష్యం పరిస్థితులకు అనుగుణంగా మాత్రమే ఉన్న హత్య కేసులో , ఆ సందర్భంలో ప్రాసిక్యూషన్ ద్వారా అపరాధ నిర్ధారణకు రావలసిన వాస్తవాలు మరియు పరిస్థితులు అన్ని నిస్సందేహంగా పూర్తిగా నిరూపించబడాలని మరియు ఆ విధంగా నిరూపించబడిన వాస్తవాలు మరియు పరిస్థితులు నిందితుని నేరానికి అనుగుణంగా ఉండడమే కాకుండా, అవి నిందితుని అమాయకత్వానికి పూర్తిగా అనుకూలంగా ఉందరాదని మరియు అతని అమాయకత్వానికి అనుగుణంగా ఉన్న ప్రతి సహేతుకమైన వాదం మినహాయించబడాలి."

32. ఆ కేసులోని పరిశీలనలను ఈ కింద పేర్కొనడం మరింత సముచితంగా ఉంటుంది:

> "71. భారత సాక్ష్యాధార చట్టంలోని సెక్షన్ 27 నిబంధనలు , ఇవ్వబడిన సమాచార పర్యవసానంగా వాస్తవంగా కనుగొనవడినట్లయితే , ఆ ఇవ్వబడిన సమాచారం నిజమని కొంతవరకు హామీ ఇవ్వబడుతుంది , తత్ఫలితంగా ఆ విధంగా ఇవ్వబడిన సమాచారం సురక్షితంగా అనుమతించబడుతుందనే అభిప్రాయం పైన ఆధారపడి ఉంటుంది , ఎందుకంటే సదరు సమాచారం వస్తువులు లేదా నేరానికి సంబంధించిన సాధనాన్ని కనుగొనడం ద్వారా మరింతగా బలపరచబడి ధృవీకరించబడితే మరియు నేరానికి సంబంభించిన వస్తువుల విషయంలో ఒప్పుకోలు గురించిన సమాచారం తప్పుకాదని నమ్మకానికి దారి తీయగలదు......"

33. సదరు తీర్పులోని 71వ పే రాను చూసినట్లయితే , భారత సాక్ష్యాధార చట్టంలోని సెక్షన్ 27 కు సంబంధించిన దరఖాస్తులకు రెండు ముఖ్యమైన అవసరాలు , (1) సమాచారం ఇచ్చిన వ్యక్తి ఏదైనా నేరానికి పాల్పడిన వ్యక్తి అయివుండలి మరియు (2) అతను కూడా పోలీసుల అదుపులో ఉండాలి అని

కోర్టు పునరుద్ఘాటించింది. భారత సాక్ష్యాధార చట్టంలోని సెక్షన్ 27 నిబంధనలు ఇవ్వబడిన సమాచారం ప్రకారం వాస్తవంగా కనుగొనబడినట్లయితే , ఆ సమాచారం నిజమని కొంత హామీ ఇవ్వబడుతుంది , తత్ఫలితంగా సదరు సమాచారాన్ని సాక్షంలో ప్రవేశపెట్టడానికి సురక్షితంగా ఆమోదించబడుతుందని కోర్టు అభిప్రాయపడింది.

34. కేసు వాస్తవాలలో , అప్పీలుదారు గుర్ బచన్ సింగ్ చేసిన అపరాధంగీకారం యొక్క ఒప్పుకోళ్ళు ప్రకటన ఉందని , ఇది నేరారోపణ వస్తువుల స్వాధీనత ద్వారా ధృవీకరించబడింది. ఆ కారణంగా , కోర్టు అపరాధంగీకారం యొక్క ఒప్పుకోలు ప్రకటనకు దారి తీసిన సాక్ష్యాలను విశ్వసించింది. ఇప్పటికే పైన పేర్కొనబడినట్లుగా, ప్రస్తుత సందర్భంలో , మరణించిన వ్యక్తి మృత దేహం స్వాధీనతకు సంబంధించి నమోదు చేయబడిన బాబీ (ప్రస్తుత 3వ నిందితుడు /అప్పీలుదారు ) యొక్క నేరాంగీకార ప్రకటన లేదు.

35. అప్పీలు తదనుసారం అనుమతించబడింది.

36. అప్పీలుదారుని భారతీయ శిక్ష స్మృతి (ఐ పి సి) సెక్షన్ లు 395 , 365, 364, 201, 380 మరియు సెక్షన్ 34 తో కలిపి చదివే సెక్షన్ 302 కింద దోషిగా నిర్ధారిస్తూ ట్రయల్ కోర్టు 18.12.2004 తేదీన వెలువరించిన తీర్పు మరియు 25.8.2003 తేదీన హై కోర్టు ఆరోపిత తీర్పులో సదరు ట్రయల్ కోర్టు తీర్పును ఆమోదిస్తూ వెలువరించిన తీర్పు పక్కన పెట్టింది. అభియోగాలు మోపబడిన అన్ని నేరారోపణల నుండి అప్పీలుదారుని నిర్దోషిగా ప్రకటించడమైనది. నిందితుల జామీను బాండ్లు విడుదలకాబడతాయి.

37. ఫలితంగా, వివిధ పిటిషన్లు ఏమైనా మిగిలివుంటే, వాటిని ముగించడమైనది.

...న్యాయమూర్తి.

[బి.ఆర్. గవాయ్]

న్యూ ఢిల్లీ

జనవరి 12, 2023.

....న్యాయమూర్తి.

[ఎం.ఎం.సుందరేశ్]